RNI APTEL / 2006 / 17980 POSTAL REGD. VSP / 142 / 2018 - 2020

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD.NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM.
ఎడిటర్ : వై.కనకరాజు


● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu

Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513

సంపుటి Vol 13 | సంచిక No 19 | 2019 మే May 16-31 | పేజీలు Pages 8 | వెల Rate ₹ 5

CHRISTAVANAADU,
P.B.No. : 2, Old Dairyfarm(Po),
Adarsh Nagar,
Visakhapatnam - 530 040.

యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★




దైవత్వాన్ని గూర్చి లోకాన అనేక తర్క వితర్కాలను మనం వింటుంటాం. దేవుని ఉనికిని గూర్చి ఒక్కొక్కరు ఒకోలా చెబుతుంటారు. ఎవరి సిద్ధాంతాలను వారు ఆచరిస్తూ వాటిని అనేకులకు బోధిస్తుంటారు. ఎవరేమి బోధించినా...

2లో




మంచిపని చేసినవారికి ఎప్పుడూ చెడ్డ ఫలితం ఉండదు
- డా.కందాడై రామానుజా చార్యులు



మనం అడుక్కోవడానికి చేయి చాపకూడదు ఇవ్వడానికే చేయి చాపాలి.
- సామ్యూల్ ఆర్.పట్టా హైద్రాబాద్



ప్రేమకు నమ్మకం పునాది అనుమానం సమాధి.
అల్లు అర్జున్
'బన్ని' చిత్రంలో




తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న పరిస్థితులనుబట్టి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల్లోగల అంశాలపై హైద్రాబాద్ కేంద్రంగా దేశ విదేశాల్లో సేవలందిస్తున్న బిషప్ డా. ధనరాజు కోట గారు వెలిబుచ్చిన అంశాల్లో కొన్నిటిని 'అసత్యాలతో డిబేట్లా?!' ఆర్టికల్ 5వ, పేజీలో. దానిపై మీ స్పందనను తెలుపగలరు – ఎడిటర్

## అసత్యాలతో డిబేట్లా?!

బిషప్ డా.కోట ధనరాజు

## ప్రశ్నలు



*పాత నిబంధన*

1. **'దానియేలు' గ్రంథమునకు గ్రంథకర్త ఎవరు?**
పాతనిబంధన నుండి రెండు రిఫరెన్సులివ్వండి

*నూతన నిబంధన*

2. **పేతురు 'తాను చెప్పినది తానెరుకయే చెప్పెను' ఎరుగక చెప్పినదేమిటి?**


జవాబులు జూన్ లో

బహుమతి : లిఖితపూర్వక జవాబులు 'క్రైస్తవనాడు'కు ఎవరు ముందు పంపితే వారికి ప్రశ్నకు రూ.500/–లు చొప్పున ఎంఓ ద్వారా పంపుతాం. **డా.జాన్ దేవదాస్,** హైద్రాబాద్



## నూరేండ్లు దాటిన సేవ!

హైద్రాబాద్ కేంద్రంగా సేవచేస్తున్న రెవ.డా.జాయ్ చెరియన్ గారిని ఎరుగని క్రైస్తవులు తెలుగు రాష్ట్రాల్లో లేరనే చెప్పొచ్చు. వారి తండ్రిగారు నూరేండ్ల క్రిందట ప్రారంభించిన ఆ సేవ అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది.. ఉంటుంది. ఆ నూరేండ్ల సేవకు సంబంధించి ప్రత్యేక విశేషాలు మరనేకులను బలపరుస్తాయన్న సాక్ష్యాన్నిబట్టి రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో వాటిని పాఠకులకు అందించనున్నాం – ఎడిటర్.



బిషప్.ఎం.ఎ.పాల్

**ప్రభురాకడ అంటే?!** విశ్వాసుల్లో భయభక్తుల్ని పెంచాలి. ప్రభువు రాకడలో జరిగే వాటికి సన్నద్ధపరచాలి. సేవలో ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ఆయత్తపరచాలి. అంతేగాని అదేదో సాదాసీదాగా బోధించే వ్యవహారం కారాదన్నవిధంగా బిషప్ ఎంఎ పాల్ గారు పంచుకున్న ప్రత్యేక విషయాలు జూన్ నెల 'క్రైస్తవనాడు'లో పాఠకులకు అందించనున్నాం - ఎడిటర్.



## 'ప్రభురాకడ' సభలకు ఆద్యుడు!

'ప్రభురాకడ' అంటే విశాఖలో ఠక్కున గుర్తొచ్చే పేరు.. కీ.శే.రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు గారిదంటే అతిశయోక్తి ఏమాత్రం లేదు. 2010 మే నెల 30వ తేదీన ఆయన ప్రభువునందు నిద్రించారు. ఆఖరు రోజు వరకు ప్రభు సేవలోనే ఉన్నారు. సేవలో ఏనాడూ అలుపెరుగక 'పరుగు' పెడుతూనే సాగారన్న గొప్ప సాక్ష్యాన్ని పొందారు. విశాఖ నుంచి దేశవిదేశాల్లో కూడా సేవను విస్తృతపరిచారు. తమ తరువాత కూడా సేవ సాగేట్లు అనేకులకు తర్ఫీదునిచ్చి సహకరించారు. ఆ సేవను వారి అల్లుడు రెవ.జాన్ సుధాకర్, కుమార్తె మెర్సీజాన్ దంపతులు కొనసాగిస్తూనే ఉన్నారు. కీ.శే.రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు గారి సేవల్నిబట్టి విశాఖలో అనేకమంది సేవకులు వారిని గుర్తుచేసుకొంటుంటారు. ప్రతీయేటా వారి కుటుంబీకులు నిర్వహించే జ్ఞాపకార్ధ కార్యక్రమంలో పాల్గొని వారితో వారికున్న జ్ఞాపకాలను పంచుకొంటుంటారు. 'ప్రభురాకడ'లోగల ఆంతర్యాన్ని ప్రబోధిస్తూ విశ్వాసుల్ని సిద్ధపరచుటలో రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు గారు చేసిన కృషి ఎంతైనా ఎన్నదగిందన్న సాక్ష్యం పొందారు. ఈనెల 30వ తేదీన జరిగే జ్ఞాపకార్థ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం అందరికీ ఉంది.

తెలంగాణ రాష్ట్రం సదాశివపేటలో 'యేసుక్రీస్తు సంఘం' కాపరి

## ఎ.ప్రేమ్ కుమార్ శివలక్ష్మి దంపతుల పరిచర్యలు

### 'మరనాత విశ్వాస సమాజము'లో పుట్టినరోజు వేడుక



'మరనాత విశ్వాస సమాజము' కాపరి కె.సామయ్య సురేఖ దంపతుల కుమార్తె సృజన పుట్టినరోజు వేడుకలో 'యేసుక్రీస్తు సంఘం' కాపరి ఎ.ప్రేమ్‌కుమార్, 'బిలీవర్స్ ఈస్ట్రన్ చర్చ్' కాపరి టి.కుమార్‌లు వాక్యమందించారు.



పాస్టర్ ప్రేమ్‌కుమార్ శివలక్ష్మి దంపతులు మరియు వారి కుమారులు స్వర్ణరాజ్‌పాల్, ప్రభురాజ్ పాల్ తో పుట్టినరోజు జరుపుకున్న సృజన

### కృతజ్ఞతలు



సదాశివపేటలోగల 'యేసుక్రీస్తు సంఘము' నిర్మాణ స్థలంలో.. సంఘ నిర్మాణం జరగాలని ప్రార్థించిన రెవ.డా.నిరీక్షణ కె.కంచర్ల గారికి, 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వైకెయార్ గారికి సంఘ నిర్మాణం ప్రారంభమైన సందర్భాన మా కృతజ్ఞతలు తెలుపుతున్నాం. అలాగే, సేవలో మమ్మల్ని ప్రోత్సహిస్తున్న సేవకులకు, విశ్వాసులకు మా కృతజ్ఞతలు - ప్రేమ్‌కుమార్ శివలక్ష్మి దంపతులు.


### బాల - ఉత్సవ్ 2019

స్థానిక సదాశివపేటలోగల 'బిలీవర్స్ ఈస్ట్రన్ చర్చ్' ఆధ్వర్యంలో 'బాల – ఉత్సవ్ 2019' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎ.ప్రేమ్ కుమార్ వాక్యమందించారు.



(మొదటిపేజీ తరువాయి )

అత్యధిక శాతం వారు మాత్రం తమ పాపాలు పోవాలంటే దేవునికి బలి ఇవ్వాలనే నమ్మిక గలవారిగానే కనబడ్డారు. తమ తమ స్తోమతలను బట్టి పక్షులనుండి జంతువుల వరకు అనేకరకాల జీవులను బలియిస్తుంటారు. ఆయా బలుల ద్వారా అప్పటి వరకు తాము చేసిన పాపాలు తుడిచి పెట్టుకుపోతాయనే నమ్ముతారు. దీన్ని గూర్చి లోకంలో గల అనేక గ్రంథాల్లో వ్రాయబడినట్లును చూడగలం. చరిత్రలోను బలులను గూర్చి చదవగలం. క్రైస్తవులు దేవుని గ్రంథంగా నమ్మే పరిశుద్ధగ్రంథంలోను బలులను గూర్చి వ్రాయబడింది. యేసుక్రీస్తుకు ముందున్న తరమువారు తమ పాపాలను పోగొట్టుకొనేందుకు దేవునికి బలులు అర్పించినట్లు పరిశుద్ధగ్రంథంలోను చూడగలం. కొన్ని లేఖనాల భావము సంపూర్ణంగా గ్రహిస్తే దేవుని ఉద్దేశ్యం అర్థమై ఎవరికైనా ఆశ్చర్యం కల్గిస్తుంది. లేఖనాలను గ్రహించే క్రైస్తవులు సంభ్రమాశ్చార్యాల్లో మునిగి పోతారన్నది నిర్వివాదాంశం. ఎందుకంటే క్రైస్తవుల్లో అనేకులు లేఖన మర్మాలు అర్థంకానివారిగానే ఉండుట చూడగలం. దానిక్కారణం... మూస బోధలే! ఆయా బోధకులకు అలవాటు పడి లేఖనాలను సంపూర్ణంగా గ్రహించేందుకు వారు లేఖనాలను పరిశోధించక పోవుటయే! అందుకు తగిన వివరణ ఈ శీర్షికకు అంతగా అవసరం లేదని భావిస్తూ 'దేవుని గొర్రెపిల్ల'ను గూర్చి తెలుసుకుంటూ ముందుకు సాగుదామా మరి!




పరిశుద్ధగ్రంథం మన ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చి 'దేవుని గొర్రెపిల్ల' అని వ్రాయబడిన లేఖనాన్ని పైన మీరు చదివారు. దేవునికి గొర్రె పిల్ల అవసరమా? లేక దేవునికి గొర్రెపిల్ల ఉందా? ఉంటే ఎందుకుంది? దాంతో దేవుడేమి చేయదలచుకున్నారు? యిత్యాది ప్రశ్నలనేకం ఉదయించక మానవు. ఆయా ప్రశ్నలకు సమాధానము పరిశుద్ధగ్రంథం ప్రకారం తెల్సుకొంటుంటే... మానవులను తమ పాపాలనుండి విముక్తుల్ని చేయుటకు, వారి మరణాంతరం తనయొద్దకు వారిని తిరిగి చేర్చుకొనుటకు దేవుడింత ప్రణాళికను ఏర్పరచారాయని ఆశ్చర్యపోవుట ఖాయం. అందువల్ల అది తెలుసుకున్న వారెవరైనా హృదయ పూర్వకంగా దేవునికి చేతులు జోడించక మానరు.

క్రీస్తుకు పూర్వము దేవుడు ఏర్పరచుకొన్న జనాంగం ఇశ్రాయేలీయులు. వారిలో ప్రవక్తలనేర్పరిచి వారిద్వారా కొన్ని విధులను కట్టడలను ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చారని పరిశుద్ధగ్రంథం చెబుతుంది. అందులో భాగమే బలి ఇచ్చుటన్నది. నిజంగా దేవుడు బలికోర్తాడా? అంటే కోరలేదనే చెప్పాలి. కాని మనుష్యుల కొరకు అనగా వారి పాపాలను పరిహరించుట కొరకు వారిచే ఆచరింపజేయుటకు ప్రవక్తలచే చెప్పబడిందే బలి. అది భవిష్యత్తులో ఏర్పాటు చేసి అమలుపర్చనైయున్న క్రీస్తు శిలువ మరణానికి సాదృశ్యం! అందువలనే యేసుక్రీస్తును గూర్చి పరిశుద్ధగ్రంథంలో 'దేవుని గొర్రిపిల్ల' అని వ్రాయబడింది. దేవుడు మనుష్యుల పాప ప్రాయశ్చిత్తార్థం ఏర్పాటు చేసుకొన్న బలిపశువే యేసు. అనగా 'దేవుని గొర్రెపిల్ల' యేసు అని లేఖనాలు చెప్పుటను 'గ్రహించుట' చాలా అవసరం. దేవుడు తన బిడ్డలమైన మనందరి పాపాల ప్రాయశ్చిత్తం కొరకు మనపై తన కృపను వెల్లడి చేసేందుకు ఏర్పరిచిందే యేసు శిలువ మరణం. మనల్ని శిక్షించి మన పాపాల్ని యేసు మీద వేసి ఆయన్ని శిలువ కప్పగించెనని లేఖనాలు బయల్పరుస్తున్నాయి. తద్వారా మన హృదయాలు ఎంతో సంతోషిస్తూ దేవుని ప్రతిదినం మహిమపరచ బద్ధులమైయున్నాము. మన నిమిత్తం అంతటి శిక్షను భరించుటకు యేసు తన్నుతాను శిలువకు అప్పగించుకొన్న విధానమూ ఎంతో కీర్తించదగినదిగా, స్తోత్రార్హమైనదిగా ఉన్నది. అందుకు తండ్రియైన దేవునికి, యేసుక్రీస్తుకి స్తోత్రములు. ఎందుకు దేవునికి, యేసుకీ మనపై అంత ప్రేమ? అని ఎవరైనా ఆలోచిస్తే... దేవుడు యేసుకే గాక మనందరికీ కూడా తండ్రియైన దేవుడు. కాబట్టి దైవాంశతో మానవునిగా లోకాన జన్మించి మనవలే శ్రమ పడిన యేసు దైవమానవుడు. మనకోసం ఎవరైనా ఏదైనా త్యాగం చేయగలరేమోగాని తమ ప్రాణాన్ని ధారబోయలేరన్నది ఎంతైనా నమ్మదగింది! అందుకు భిన్నంగా యేసు తన సహోదరులమైన మనకోసం తన ప్రాణం పెట్టారు.ఆయన తన శిష్యులకూ అదే వరవడి నేర్పారు.

ఆ శిష్యులు కూడా తమ బ్రతుకు కాలంలో దేవుడు తమచే వ్రాయించిన రచనల్లో అదే వ్రాసారు. తమ బ్రతుకుల్లో అదే చేసి చూపారు. ఆయా రచనల సంకలనంతో సంపూర్ణమైన దైవ గ్రంథంగా పరిశుద్ధగ్రంథం ప్రతీ క్రైస్తవ కుటుంబాలచే కొనియాడ బడుతుంది. కోట్లాదిమంది క్రైస్తవులచే పరిశుద్ధగ్రంథం ప్రతిదినం బోధించ బడుతుంది. ప్రపంచంలో అత్యధికంగా ముద్రించ బడుతుంది. అత్యధికంగా అమ్మబడుతున్న పుస్తకాల్లో అగ్రతాంబూలం అందుకొంటుంది. ఇది నిత్యసత్యం. విశ్వవ్యాప్తంగా ఎందరో కక్షచేత, మిషచేత కూడా పరిశుద్ధగ్రంథంను చదువుతున్నారు. ఏదైతేనేం అట్టివారి చేత కూడా చదివింపజేసుకుంటూ వారిచే తనకు వ్యతిరేకంగా అనేక పుస్తకాలను వ్రాయించుకుంటున్న పరిశుద్ధగ్రంథం గొప్పతనాన్ని ఏమని వర్ణించగలం, ఎంతని వర్ణించగలం. అందుకు 'దేవునికి స్తోత్రము'. అట్టి గొప్పగ్రంథము పరిశుద్ధగ్రంథంను కలిగియుండుట, తద్వారా దేవుని ఎరుగుట, క్రైస్తవులకున్న గొప్ప భాగ్యమనుట ఎంతమాత్రమూ అతిశయోక్తి కాదు. అట్టి గ్రంధాన్ని ధ్యానిస్తూ తామెరిగింది ఎరుగని అనేకులకు రాతల ద్వారా నోటిద్వారా బోధిస్తున్న క్రైస్తవులెంత ధన్యులో గదా! పరిశుద్ధగ్రంథంలోనున్న గొప్ప సంగతేంటంటే ఎవర్నీ మతం మారమని చెప్పదు. మతం మార్చేవారిని, మారినవారిని కూడా ద్వేషిస్తుంది. నరకాగ్నికి అట్టివారు పాత్రులంటుంది.

'దేవుని గొర్రెపిల్ల' అని పరిశుద్ధగ్రంథంలో చెప్పబడిన యేసుక్రీస్తుని గూర్చి కొన్ని లేఖన భాగాలను వరుసగా చదవండి.. గ్రహించండి. మీకు సమ్మతమైతే అనేకులకు తెలియపర్చండి. ఏ సందేహమైనా ఉంటే తప్పక సంప్రదించండి. 'దేవుని గొర్రెపిల్ల' అని వ్రాయబడిన లేఖనాన్నిపైన మీరు చదివారు. ఆ గొర్రెపిల్ల ఎలాంటి కార్యం మన కొరకు చేయనైయుందో కూడా ఆ లేఖన భాగంలోనే చూచారు. ఇక మన పాపాల్ని తానే విధంగా తీసివేసి మనల్ని పరిశుద్ధులుగా మార్చి దేవుని ఎదుట నిలబెడుతుందో కూడా లేఖనాలను బట్టియే గ్రహించుదాం. యేసుక్రీస్తు శిలువ వేయబడకముందు నాటి పాలకుల ఎదుటకు తేబడ్డారు. అప్పటికే ఆయనెంతో ప్రసిద్ధి చెందిన వారైనా తనను గూర్చి పూర్వమే వ్రాయబడిన లేఖనాన్ని నెరవేర్చుటకు మౌనంగా ఉన్నారు. క్రీస్తు పుట్టుకకు సుమారు 750 సంవత్సరాలకు పూర్వమే యెషయా అను ప్రవక్తచే దేవుడు పలికించిన లేఖనం చదవండి.

**అతడు దౌర్జన్యము నొందెను. బాధింపబడినను అతడు నోరు తెరవలేదు. వధకు తేబడు గొర్రెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొర్రెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరవలేదు.** ★

**అన్యాయపు తీర్పు నొందినవాడై అతడు కొనిపోబడెను. అతడు నా జనుల యతిక్రమమును బట్టి మొత్తబడెను గదా. సజీవుల భూమిలోనుండి అతడు కొట్టివేయబడెను. అయినను అతని తరము వారిలో ఈ సంగతి ఆలోచించిన వారెవరు?** ★

ప్రియమైన వారలారా! పై లేఖనం ఆసాంతం చదివారుగా! ఒక వ్యక్తిని గూర్చి అతడు పుట్టకపూర్వమే వ్రాయబడుట, పుట్టిన తర్వాత అతని జీవితంలో అవి నెరవేరుటన్నది కేవలం భూమిపై జీవించిన వారిలో ఒక యేసుక్రీస్తు వారి విషయంలోనే చూడగలం. ఇది మానవ చరిత్రలో ఓ అపూర్వ సంఘటన. పరిశీలిస్తూ పరిశోధిస్తున్న వారికెంతో ఆశ్చర్యం కల్గిస్తుందనుటలో అతిశయోక్తి ఏ మాత్రము లేదు. పైన లేఖనంలో చివర్లో వ్రాయబడినట్లు ఆలోచించువారు ఆ తరంలో ఎవరున్నారో లేదో తెలియదుగాని నేటి తరంలోనైనా యేసు చరిత్ర చదివి ఆలోచించువారు ఎందరుంటారు? అందరూ ఉండాలన్నదే మా ఆకాంక్ష. ఎందరివో చరిత్రలు వ్రాయబడ్డాయి. మరెందరివో రాస్తూనే ఉంటారు. వాటిలో ఎన్నో చదువుతూనే ఉంటున్నారు. ఆ విధంగానైనా మీరొక సారి యేసుని గూర్చి చదివి ఆలోచించాలని వేడుతున్నాం. ఆయనను గూర్చి వ్రాయబడినవి ఇలా ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని చదవాలని కోరుతున్నాను.

**నిశ్చయము అతడు అన్యాయమేమియు చేయలేదు. అతని నోట ఏ కపటమును లేదు. అతని నలుగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను.... అతడు తన్నుతానే అపరాధ పరిహారార్థబలి చేయగా అతనికి సంతానము కలుగును.... యెహోవా (తండ్రియైన దేవుని) ఉద్దేశము అతనివలన సఫలమగును. అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తి నొందును. నీతిమంతుడైన నా సేవకుడు (దేవుని సేవకుడైన యేసు) జనుల దోషములను భరించి తనకున్న అనుభవజ్ఞానముచేత అనేకులను నిర్దోషులుగా చేయును. ఏలయనగా మరణము నొందినట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను.... అనేకుల పాపమును భరించుచు తిరుగుబాటు చేసినవారిని గూర్చి విజ్ఞాపనము చేసెను.** ★

యేసుక్రీస్తుని గూర్చి, ఆయన మానవులయెడల చేసిన బలినిగూర్చి వ్రాసినవి ఎంతో ఆశ్చర్యంగాను ఆలోచించే విధంగాను కన్పడతాయి. పై లేఖనభాగంలో మరణము పొందునట్లు తన ప్రాణము ధారపోసెను అని వ్రాయబడింది. పరిశుద్ధగ్రంథంలో 'రక్తము దేహమునకు ప్రాణము' అని చెప్పబడింది. అందునుబట్టి యేసు తన ప్రాణం పెట్టారంటే తన రక్తం చిందించారని లేఖనాల్లోగల మర్మాన్ని ఎరగాలి. ఆయన 'గొర్రెపిల్ల' అని వర్ణింపబడుటను బట్టి పరిశుద్ధగ్రంథంలో అనేకులను గూర్చి కూడా గొర్రెలనే వ్రాయబడింది. మనతో సమానుడై మన కష్టసుఖాలనెరిగి, గొర్రెలమని వర్ణించబడిన మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేయుటకు 'దేవుని గొర్రెపిల్ల'గా వచ్చిన యేసుక్రీస్తు చరిత్ర అత్యంత ప్రాముఖ్యమైనది. కాబట్టే చరిత్రనే (కాలాన్నే) తన పేరున క్రీస్తుపూర్వం, క్రీస్తుశకంగా విభజించుకున్నట్లు చూస్తున్నాం. అట్టి ధన్యత ఎందరికొస్తుంది. ఆలోచించండి! ఎవ్వరికీ రాదు!! శకపురుషునిగా ఒక్కర్నే కొలమానంగా తీసుకోగలం. అనేకుల్ని తీసుకొనుట అసాధ్యం?! ఎమంటారు.

**రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును.** ★

పరిశుద్ధగ్రంథంనందుగల పై లేఖనాన్ని యేసు తన శరీరమందు శిలువపై నెరవేర్చి సకలమానవులకొరకు ప్రాయశ్చిత్తం చేసారు. ఉచితంగా అనుగ్రహింపబడిన రక్షణను పొందకపోవుట న్యాయం కాదు.

**ఆయనే (యేసుక్రీస్తు) మన పాపములకు శాంతికరమైయున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకు శాంతికరమైయున్నాడు** ★

**యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుట చేత ఆ చిత్తమునుబట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము.** ★

అందరూ రక్షణ పొందాలనుట 'దేవునికిష్టం'. అట్టి 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

***పాఠకులకో విన్నపం :*** **'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్భోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.**

● christavanaadu@gmail.com ● christavanadu@gmail.com ● facebook: christavanaadu

● Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 ● Br Y L Raviraju : 9985656511

● Br Y Dhana Raju : 9866113513

**ANDHRA PRADESH :** **CHRISTAVANAADU,**
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.

**TELANGANA :** **CHRISTAVANAADU** C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

***ఎందుకు?! :***

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

**సత్యవాక్య పోరాటంలో... 13వ సంవత్సరం.**

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# ఆధ్యాత్మికం మేలు చేస్తుంది



**ఆ**ధ్యాత్మికాన్ని వెక్కిరించే తరం నేడు అన్నిచోట్లా కనబడుతోంది. టెక్నాలజీలో వెలిగిపోతున్నామనుకునే కొందరు ఆధ్యాత్మికాన్ని చిన్నచూపు చూస్తూ.. చులకనగాను మాట్లాడుతున్నారు. ఆధ్యాత్మికం ముసుగులో అన్ని మతాల్లోను అరాచకాలు జరుగుటే అందుక్కారణంగా భావించొచ్చు. ఏదేమైనా ఆధ్యాత్మికమన్నది లోకానికి మేలే చేస్తుంది గాని కీడు మాత్రం చేయదు. అదెప్పుడంటే – ఆధ్యాత్మికంగానే బ్రతుకుతూ దేవుని గురించి తెలిపేవారి జీవన విధానంలో దైవత్వం అగుపడినప్పుడు. అలా కనబడాలంటే – **ఆ యా బోధకులు దురాశాపరులై ఉండరాదు. తమ సామ్రాజ్య విస్తరణల కోసం భక్తుల సొమ్మును ఖర్చు చేయ మనసొప్పనివారై ఉండాలి. పక్షపాతం ఏకోశానా కనబర్చనివారై ఉండాలి. ప్రజా శ్రేయస్సుకై నాయకులకే సలహాలిస్తూ వారిని సక్రమ మార్గాన నడపాలి.** అలా వారిని నడపాలంటే వీరి జీవితాల్లో అక్రమాలకు తావివ్వనివారై ఉండాలి. విలాసాలు అంటే ఏంటో ఎరుగని వారిగా బ్రతుకు సాగించాలి. ఎవర్ని పడితే వారిని అడుక్కొనే వారిగాను ఉండరాదు. ఇలా ఎన్నో విధాలుగా వారు మంచి సాక్ష్యంగలవారిగా జీవించాలి. అలాంటివారి జీవితాలే తమ బ్రతుకులో ఇతరులకు దైవత్వాన్ని కనబర్చగలవు. ఇవన్నీ మీకు తెలిసినవే కావచ్చు, తెలియనివీ కావచ్చు! **ఆధ్యాత్మికాన్ని బోధించే వ్యక్తికే ఇట్టి అనేకమైన అర్హతలు ఉండాలంటే మరి మనం పూజించే దేవుడెట్టివాడై ఉండాలో** నన్నది ఆలోచిస్తారనే అనేకుల చర్చల్లోగల సారాన్ని మీకిలా తెలిపా!

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక**

**అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్**

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
ఎచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## 'నిధి' అంటే?

**గ**త కొన్నేండ్ల నుండి నిధుల కోసం అన్వేషణలు జరుగుతున్నాయి. మన దేశంలోనైతే గుప్త నిధులు, మొఘలుల నిధులు, శ్రీ కృష్ణదేవరాయులు భద్రపరచిన నిధులను గూర్చి అన్వేషణలు జరుగుతున్నాయనీ వినే ఉంటారు. కొన్ని శతాబ్దాల క్రితం జీవించిన వారు దాచిన నిధుల వెతుకులాటలో శాస్త్రవేత్తలు నిమగ్నమైపోయారు. కొన్నింటిని వెలికితీసారు. మరికొన్నింటిని అన్వేషిస్తున్నారు. అప్పట్లో నిధులంటే వజ్రాలు, మాణిక్యాలు, బంగారునాణేలు మొదలుగునవి. వీటినే వారు ఆస్తులుగా పరిగణించేవారు. అందుచేతనే జాగ్రత్తగా భద్రపరిచేవారు. నేడైతే భవనాలు, భూములు, ధనం, కార్లు వగైరా ఆస్తులుగా పరిగణిస్తున్నారు. ఈ 'లోకం' కోసం బ్రతికేవారు వీటికోసమే ప్రయాసపడతారు. గాని పరలోకం కోసం బ్రతికేవారు కూడా వీటి విషయమై సతమతమైపోవడం ఎంతవరకు న్యాయం? క్రైస్తవులకు దేవుని జ్ఞాన గ్రంథమైన పరిశుద్ధ గ్రంథమే ఆధారం. 'నిధి' అని దేవుడు దేని గూర్చి అన్నారో చూద్దాం...

**తన 'నిధులలో' నుండి 'గాలిని' ఆయన బయలువెళ్లజేయును.** ★

గాలిని తన 'నిధులలో' నుండి బయలువెళ్లజేస్తున్నారని అర్ధమౌతుంది. భూమ్మీద కాలుష్యం పెరిగిపోతున్నా... ఎప్పటికప్పుడు స్వచ్ఛమైన 'గాలి'ని మనం పీలుస్తున్నామంటే అందుక్కారణం ఆయన నిరంతరం 'గాలి'ని బయలువెళ్ళజేస్తున్నారు. ఎందుకంటే భూమ్మీద జీవి ఉనికికి కారణం గాలేనన్నది తెలుసు. జీవం ఉండాలంటే గాలి తప్పనిసరని చదువుకున్నాం. నీటిని తయారుచేయుటకు కూడా గాలి ప్రధాన భూమిక పోషిస్తుందనీ పాఠ్యాంశాల్లో చదువుకున్నాం.

దీనిబట్టి 'నిధి' అంటే అందరినీ బ్రతికించేది, ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని సంతరించుకొనేదని అర్ధమౌతుంది. తద్వారా లోకానికి శ్రేయస్కరంగా ఉండేదని దేవుడు వ్రాయించిన వాక్యంబట్టి గ్రహించాలి. మరి నేడు 'నిధులు' అని అనుకుంటున్నవాటితో ఇవేవైనా జరుగుతున్నాయా? జరిగితే మంచిదే గాని అత్యధికశాతం జరుగుటలేదనే చెప్పాలి. ఆస్తులకోసం తగాదాలు, హత్యలు, కిడ్నాపులు, రక్తసంబంధికులు కూడా వేరైపోవడం, మోసాలు ఇలా చెప్పుకుంటూ పోతే అంతుండదు. ఈ లోకంలో సంపాదించినవే ఆస్తులనుకుంటే పొరపాటే. ఈ పొరపాటును క్రైస్తవేతరులే గాకుండా క్రైస్తవులు కూడా చేయుటవల్ల అనేకమంది ఆధ్యాత్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఆస్తులను కూర్చుకొనుట వలన దేవుడిచ్చే శాంతిని కోల్పోయి, అశాంతి పరులుగా లోకంలో నిర్వీర్యమైపోతున్నారని దేవుని ఎరిగినవారి ఆవేదన. ఆస్తులు ఉండొచ్చు గాని అవి దేవునివలన కలిగినవైయుండాలి. దేవుని ద్వారా కలిగినవైతే అవి పదుగురికి ధారాళంగా వినియోగిస్తారు. అంతేగాని తమసొంత ఆస్తులుగా మలచుకోరు. వారికున్నది అనేకులకు ఉపయోగపడితే దేవుడే మరింత వృద్ధి చేస్తారు. అటువంటి నమ్మకం ఉన్నవారు తప్పనిసరిగా వినియోగిస్తారు. అనేకులకు మాదిరికరంగా ఉంటారు. యేసుక్రీస్తు, ఆయన్ను అనుసరించిన అప్పటి ఆయన శిష్యులు అలానే జీవించారు. వారిని అనుసరించే వారికి మాదిరి ఉంచిపోయారు. ఆ మాదిరిని అనుసరించేవారే 'క్రైస్తవులు'. తద్విరుద్ధంగా బ్రతికే వారందరు క్రైస్తవ ముసుగులోనున్న మోసగాళ్లే! పరిశుద్ధ గ్రంథాన్ని బట్టి చెప్పాలంటే క్రూరమైన తోడేళ్లు. వీరి జాబితాలో క్రైస్తవులు ఉండరాదనే మా వేదన. అనేకులకు మాదిరిగా ఉండాలన్నదే మా కోరిక కూడా.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తు-చేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

# నాయకత్వపు విలువలు



బిషప్.ఎం.ఎ.పాల్

నిస్సహాయమైన, నిరీక్షణ లేని గందరగోళ పరిస్థితిల్లో ఉన్న ప్రపంచములో మనం జీవిస్తున్నాం. దినదినానికి నైతిక విలువలు దిగజారి పోతున్నాయి. జీవితము లోని ప్రతిరంగములోను నాయకత్వములోటు హెచ్చుగా ఉన్నది. ఏ సమాజమైతే లోకరీతిలో స్థాపింపబడి లోకానుసారముగా కట్టబడుతుందో ఆ సమాజము తప్పకుండా శిధిలమైపోతుంది. గొప్ప సామ్రాజ్యాలైన ఐగుప్తు బబులోను మరియు రోమా సామ్రాజ్యాలు ఎన్నో తరాలు నిలిచియుండునట్లు గొప్ప ఆశయాలతో నిర్మింపబడినప్పటికి విచారకరమైన విషయమేమంటే అవికూడా అదృశ్యమై పోయినవి. జ్ఞాపకముంచుకొనదగిన విశేషాలేమీ మిగల్చకుండానే పూర్తిగా నాశనమైపోయినవి. కాని, స్థిరమైన రాజ్యము, మరియు అత్యున్నతమైన సార్వభౌమాధికారములు కలిగియున్న నాయకుడైన ప్రభువైన యేసు క్రీస్తు మనకున్నాడు.

యేసు క్రీస్తు రాజుగాను, నాయకునిగాను జన్మించెను. నాయకత్వమును గూర్చిన అద్భుతమైన పాఠములను క్రీస్తు యేసు యొక్క జీవితము నుండి నేర్చుకొనగలము. అపొస్తలుడైన పౌలు ఫిలిప్పి 2: 5-11లో క్రీస్తు తన్ను తాను తగ్గించుకొనే తత్వమును సేవకునిగా ఆయన పాత్ర యొక్క స్వభావమును, శైలిని ప్రత్యక్షపరిచాడు. ఇక్కడ క్రీస్తు ఏవిధముగా పరలోక మహిమను విడచి ప్రజలకు సేవ చేయుటకు ఒక సేవకుని బాధ్యతను తన మీద వేసుకొనిన విధానమును బట్టి తండ్రియైన దేవుడు భూమి మీదను, పరలోకములోను కూడా అత్యున్నత స్థానమునకు ఆయనను హెచ్చించెను. అదేమనగా ప్రతిమోకాలు ఆయన నామమున వంగునట్లును, ప్రతినాలుక యేసు ప్రభువని ఒప్పుకొనునట్లును హెచ్చించెను. సేవకుని స్థానమునుండి హెచ్చించ బడుటకు మూలము తగ్గించుకొనే తత్వమని మనము గ్రహించగలము. ఇచ్చుట సేవకుడు, నాయకుడు అను రెండు విధములైన స్వభావములను చూచుచున్నాము. సమర్ధుడైన నాయకుడుగా ఉండవలెనంటే సేవకునిగా ఉండుట నేర్చుకోవాలి.

అధికారమును ఆశించుట ద్వారా అనేకసార్లు మనము ఇతరుల మనస్సును నొప్పించవచ్చు. అన్యులు కూడా అజ్ఞానము చేత ఇతరులపై తమ అధికారమును ఉపయోగించుదురు. లేఖనమందలి యేసు బోధలు నాయకుడు సేవకునిగా ఉండాలని తేటపరుచుచున్నవి. స్వయంగా యేసుక్రీస్తు కూడా ఈ లోకమునకు మనుష్యులకు సేవచేయుటకేగాని, సేవ చేయించు కొనుటకు రాలేదు. మార్కు 10:45 లో మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును, అందరికొరకు తన ప్రాణము అర్పించుటకు వచ్చెనని సెలవిచ్చాడు.

ధర్మశాస్త్రప్రవీణుడు, సెన్‌హెడ్రీన్ సభలో అధికారముగల ప్రసిద్ధిచెందిన నాయకుడునైన పౌలు తిరిగి లేచిన క్రీస్తు చేత సంధింపబడిన తరువాత అతని జీవితము పూర్తిగా రూపాంతరము చెందినది. మూడు సంవత్సరములు అరేబియా దేశములో ఉండి విజయవంతమైన జీవితమునకు రహస్యాన్ని మరియు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నమ్మకమైన శిష్యుడుగా ఉండుటకు నేర్చుకొనెను. తాను యేసుక్రీస్తు యొక్క "డ్యూలాస్" అని వ్యాఖ్యానించెను. ఒక బానిసకు ప్రత్యేకమైన హక్కులు కాని, ఆధిక్యతలు కాని ఉండవు. అతడు తన యజమాని ఆజ్ఞలకు విధేయత చూపవలసినదే. ఇతరులను ప్రభావితము చేయగల ప్రతిభావంతమైన నాయకత్వము లోబడుట అనే మాదిరి ద్వారానే చూపించగలము. (పిలిప్పి 3:17) సహోదరులారా, మీరు నన్ను పోలి నడుచుకొనుడి, మేము మీకు మాదిరియైయున్న ప్రకారము నడుచుకొను వారిని గురిపెట్టి చూడుడి. అందుచేత పౌలు తీతుకు మాదిరి కరమైన మంచిపనులు చేయవలెనని హెచ్చరించెను.

తీతు 2:7 "పరపక్షమందుడువాడు మనలను గూర్చి చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గు పడునట్లు అన్నిటి యందు నిన్ను నీవే సత్కార్యములు విషయమై మదిరిగా కనబరుచుకొనుము. నీ ఉపదేశము మోసములేనిదిగాను మాన్యమైనది గాను నిరాక్షేపమైన హిత వాక్యముతో కూడినదిగాను ఉండవలెను'. పౌలు ఇట్టి సలహానిచ్చి పెద్దలను ఏర్పాటు చేయుటకు తీతును క్రేతులో విడిచి పెట్టెను.

తీతుకు 1:5 "నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్న వాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించుట నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని". ఎందుకనగా క్రేతునందలి సంఘములో ఎటువంటి లోపములు కలిగియున్నదో ఈ క్రింది వచనములు ద్వారా మనము గ్రహించగలము. (తీతు 1:10-12). దేవుని ఎరుగుదమని వారు చెప్పుచుందురు గాని, అసహ్యులను, అవిధేయులను ప్రతి సత్కారము విషయము భ్రష్టులునైయుండి, తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు. (తీతు 1:16). ఇట్టి జనుల మధ్య తీతు నాయకత్వము వారిని ప్రభావితము చేసి అచ్చుటి సేనను స్థిరపరచెను.

**<u>నాయకునికుండవలసిన అర్హతలు:</u>**

ఒకడు శిష్యుడు కాకుండా నాయకుడు కాలేడు. ఒక నాయకుడు యధార్ధవంతుడై యుండాలి. దర్శనము కలవాడై యుండాలి. (సామెతలు 29:18)

సామెతలు 28: 18"యదార్ధముగా ప్రవర్తించువాడు రక్షింపబడును. మూర్ఖప్రవర్తన గలవాడు హటాత్తుగా పడిపోవును". నాయకుడు దేవుని యొక్క ఉద్ధేశ్యమును, ప్రణాళికను ఎరిగినవాడై విధేయతకలవాడై యుండాలి. ఇతడు పాపముతోను, లోకముతోను, ఎన్నడూ రాజీపడనివాడై యుండాలి. భవిష్యత్తును గూర్చి సరియైన గ్రహింపు కలిగి, ప్రణాళికబద్దంగా జీవించె వాడై యుండాలి. ఎటువంటి భాధ్యతనైన స్వీకరించువాడై యుండాలి. పరిపక్వమైన స్థితికలవాడై యుండాలి.

మరి ముఖ్యముగా నాయకుడు కాపరి హృదయమును కలిగిన వాడై వాక్యమును భోధించగల సమర్థుడై యుండవలెను. అతడు తన కుటుంబ వ్యవహారములను, సేవాభారాన్ని సమర్ధవంతముగా నిర్వహిస్తూ తన మాదిరికరమైన జీవితము ద్వారా ఇతరులను నడిపించలగాలి. ఇతరులను నడిపించవలెనంటే నాయకుడు ప్రతిభావంతుడుగాను, అధికారముతో కూడిన జయ జీవతము కలిగి ఏ విషయమునందును రాజీపడనివాడుగా ఉండవలెను. (తీతు 1:5-9).

ఇటువంటి దైవిక నాయకత్వపు ఆవశ్యకత ఈనాడు ఎంతో ఉంది. తన ప్రజలను సరియైన మార్గములో నడిపించుటకై సమర్ధులైన నాయకుల కొరకు దేవుడు వెదుకుచున్నాడు.

యిర్మియా 23:3,4"మరియు నేను వాటిని తోలివేసిన దేశములన్నిటిలో నుండి నా గొర్రెల శేషమును సమకూర్చి తమ దొడ్లకు వాటిని రప్పించెదను. అవి అభివృద్ధిపొంది విస్తరించును. ఇక మీదట అవి భయపడకుండను బెదిరిపోకుండను వాటిలో ఒకటైనను తప్పిపోకుండను వీరు నా గొర్రెలను మేపెదరు ఇదే యెహోవా వాక్కు".

ఈలాంటి దైవిక లక్షణములు గల నాయకులను దేవుడు లేపును గాక. ఆమెన్.

---

**'క్రైస్తవనాడు' పేపరు ఎడిటర్**
**బ్రదర్ వై.కనకరాజు మంగమ్మ దంపతులు**



**పెండ్లిరోజు**
10-05-2019
**జరుపుకున్న సందర్భాన**
**వారికి మా**
**శుభాకాంక్షలు**
**-సేవకులు, బంధుమిత్రులు**
**తెలుగు రాష్ట్రాలు**

---



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను**
**పటాపంచలుగావించే... దుర్భోధకులకు చెక్ పెట్టే....?!**
**అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా '

### దేవునికి పక్షపాతం లేదు.. అందరి హృదయాలు ఒకటే!

# హృదయంలో నిండేదేంటి?

మనలో ప్రతి తరంలోను ఒకరికొకరికి మధ్య అనేక భేదాభిప్రాయాలుండుట చూస్తున్నాం. వ్యక్తిగత జీవితాల్లో అభిప్రాయాభేదాలుండుట సహజమే! కానీ... దేవుని వాక్యంలోను, సంఘాల నడుమ పద్ధతుల్లోను భేదాలుండుట విన్నవారికి చూసేవారికి అసహజంగా కన్పిస్తాయి. అందువల్ల అనేకచోట్ల దైవవాక్య వ్యతిరేక శక్తులు ప్రబలుచుండుట కూడా చూడగలం. దీనంతటికి ఒకేఒక కారణం మనలో అనేకులు లేఖనాలను దైవోద్దేశంతో హృదయాల్లో నింపుకొనకపోవుటేనన్నది నిర్వివాదాంశం. దేవుని వాక్యంలో మానవ హృదయానికెంతో ప్రాముఖ్యముంది. కాబట్టి మన హృదయం ఎలా ఉండాలి? ఎక్కడ ఉండాలి? ఏం చేయాలన్నది ఎరుగుట నేడెందరికో అత్యవసరం. అది ఎరిగిన వారందరూ దేవునిలో ఎదుగుతూ మరనేకులకు ఆదర్శంగా జీవించగలరు.

ముందుగా మన హృదయం ఎలా ఉండాలి? అన్న ప్రశ్నను గూర్చి లేఖనం ఏం చెప్పింది? దేవుడు మనల్ని నిరించేప్పుడు మన హృదయాన్ని ఎలా నిర్మించారో అలానే ఉండాలి. మనం ఎదుగుతున్న కొలది ఆ హృదయంలో దేవుని వాక్యాలే నిండాలి. తద్వారా మన బ్రతుకు పండాలి. దేవునికి పక్షపాతమేమియు లేదని లేఖనాలను బట్టి మన మెరుగుదుము. కాబట్టి పక్షపాత మేమియు లేని దేవుడు భూలోకనివాసులందరి హృదయాలను ఒకేలానే నిర్మించారని లేఖనం సాక్ష్యమిస్తుంది.

**భూలోక నివాసులందరి వైపు ఆయన చూచుచున్నాడు. ఆయన 'వారందరి' హృదయములను ఏకరీతిగా నిర్మించినవాడు. ★**

పై వాక్యాన్ని బట్టి దేవుడు మన (లోకులందరి) హృదయాలను ఏకరీతిగా చేసారని గ్రహించగలుగుతున్నాం. హృదయమనేది మనుష్యుల్లో ఒక ఖాళీ జాగా లాంటిదని గ్రహించాలి. ఆ ఖాళీ చోటులో ఏవైనా నిలుపుకోవచ్చు. అవి మంచి మాటలైనా, చెడుమాటలైనా. ఎందుకంటే మన ప్రభువైన యేసుక్రీస్తు మాటల్లో.. హృదయం 'నిండిన' దాని బట్టి నోరు మాట్లాడుతుందని కన్పడుతుంది. కాబట్టి మానవులెవరైనా తమ తమ జీవితాలను నడుపుకొనేందుకు హృదయమన్నదే మఖ్యమని గ్రహించాలి. హృదయంలో నిండింది మనిషి మస్తిష్కంలో రూపుదిద్దుకొని ఆ మనిషిని నడిపిస్తుందని పరిశుద్ధగ్రంథంనందున్న లేఖనాలను బట్టి గ్రహిస్తున్నాం. అందువల్ల హృదయాన్ని గూర్చి 'లేఖనాలు' ఏం వెల్లడి పరుస్తున్నాయో గ్రహించాలి. వాటిని మన బ్రతుకుల్లో అన్వర్తించుకొని ప్రభువన్నట్లు లోకానికి మనమొక వెలుగులా ప్రకాశిద్దాం. తద్వారా యేసుక్రీస్తు నెరుగని వారెందరికో ఆయనను గూర్చి ప్రకటిద్దాం. తండ్రియైన దేవుని చిత్తాన్ని మన కుటుంబాల్తో సహా మహిమపరుద్దాం. ఇక హృదయాన్ని గురించి....

హృదయమన్నది ఓ ఖాళీగానున్న భాగమని పైన మనం చెప్పుకున్నాం. దాంట్లో ఏవి నింపుకుంటే అవసరానికి వాటినే మనం వాడగలం. కాబట్టి మన ప్రభువైన యేసుక్రీస్తు వారి మాటలను బట్టి మన హృదయాల్లో నింపుకొనే వాటి విషయమై జాగ్రత్త పడదాం. మన హృదయాల్లో ఏవేమి నింపితే మనమనే మాట్లాడతామని చెప్పిన యేసు పలికినదోసారి చదువుతూ ముందుకు సాగుదాం...

**హృదయమందు నిండియుండు దానినిబట్టి నోరు మాటలాడును గదా. ★**

పై వాక్య భావాన్ని బట్టి మన హృదయమనే ధననిధిలో దేవుని గూర్చిన మాటలు నింపుకోవాలి. ఎప్పట్నుంచి నింపుకోవాలి? బాలుడుగా ఉన్నప్పట్నుంచే నంటుంది పరిశుద్ధ గ్రంథం. అవి మన నోటనుండి బయటకొచ్చేటప్పుడు మన కుటుంబీకులు, స్నేహితులే గాక వినిన వారనేకులకు ఆదరణతో బలపరుస్తాయి. తద్వారా వారూ దేవునిలో ఎదిగి లోకానికి తమవంతు సేవ తాము చేయగలరు. మరణపర్యంతము దేవుని యొద్దకు తమ ఆత్మను చేర్చుకొను భాగ్యాన్ని పొందగలరు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా చెడువిషయాలతో తమ హృదయాన్ని నింపుకొంటుంటే వారంతకంతకు చెడిపోయి తమ తరమువారికి కంటకులుగా మార్తారనుటకు ఎటువంటి సందేహమును లేదన్న పరిశుద్ధ గ్రంథ పండితుల మాట ఎంతైనా ఆలోచించదగిందే!

2019 మే 16-31 క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# అసత్యాలతో డిబేట్లా?!



**డి**బేట్లు అంటూ రకరకాలుగా వాదోపవాదాలు, విమర్శలతోబాటు కువిమర్శలు, వితండవాదాలు చేస్తున్నారు. తుదకు అవి ఆ యా వ్యక్తుల మధ్య వ్యక్తిగత దూషణలు చేసుకునేట్లు పురిగొల్పుతున్నాయి. ఎవరిష్టానుసారంగా వారు మాట్లాడుతూ 'మేమే గెలిచాం' అంటూ జబ్బలు చరచుకునే స్థితికీ అవి వారిని తీసుకెళ్తున్నాయి. వారి వారి అనుయాయుల్లో అవి ఆవేశావేశాలను నింపుతున్నాయి. తుదకు మర్యాదను వీడి నువ్వెంతంటే నువ్వెంత అన్న పరిస్థితికి వారిని దిగజారుస్తున్నాయి. కొన్ని చెప్పనలవికాని దూషణలకు ఆ యా వ్యక్తులు తెగబడుతున్నారు. వీటి వల్ల ఏ సమాజానికిగాని, మత బోధకుల, విశ్వాసులకుగాని కాసింత కూడా లాభం లేదు. కాబట్టి ఆధ్యాత్మిక బోధలు చేయువారు అందుకు తగ్గట్లే చూచేవారికి కనబడాలి. వారు వినిపించేవీ అందుకు తగ్గట్లే ఉండాలన్న పెద్దల మాట ఎంతైనా వినదగింది.

బిషప్ కె.ధనరాజు గార్ని ఈ విషయంలో మీ అభిప్రాయం చెబుతారా అని వారిని కలిసిన సందర్భాన అడిగితే వారిలా అన్నారు...

క్రైస్తవులు 'పరిశుద్ధ గ్రంథాన్ని' సత్యమును తెలిపే గ్రంథంగా నూటికి నూరు పాళ్లూ నమ్ముతారనుట మనకు తెలిసిందే! "దేవుని వాక్యమే సత్యము" అని మనం చదువుతున్నాం.. గ్రహిస్తున్నాం.. బోధిస్తున్నాం. మనకున్నది ఒకే గ్రంథం. దాన్లో చెప్పబడిన వాటిని మనం తూ.చ.తప్పక ఆచరించాలి.. వాటినే ఇతరులకు తెలపాలి. డిబేట్ చేయడానికి ఆ యా డిబేట్లు చేసేవారు ఎంచుకున్న ఇతర గ్రంథాలు, వాటి బోధకుల బోధలు సత్యముతో అనగా దేవుని వాక్యముతో సరిసమానవైనవిగా భావిస్తున్నారా? వారే చెప్పాలి!

ఇతరుల గ్రంథాలను.. బోధలను విమర్శిస్తూ అవి కల్పితాలు, అసత్యాలు, ఎవరిష్టానుసారంగా వారు రాసుకున్నవి అంటూనే ఆ యా డిబేట్లకు వెళ్లేవారిని ఏమనగలం? ఆలోచించాలి! అసలు వాటికి పరిశుద్ధ గ్రంథానికి పోలికేంటని ప్రశ్నించే వారికి జవాబేమివ్వగలరు? ఆలోచించాలి! పోలికే లేనప్పుడు ఇక వారితో డిబేట్లు ఎందుకు? అసలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇటువంటి వివరీత పోకడలుపోతున్న వారందరూ ఆ యా గ్రంథాలకు సంబంధించిన సమాజానికి అధినేతలా? వారు ఓడితే ఆ యా గ్రంథాలు ఓడినట్లా? దానికి ఆ యా సమాజాలకు చెందిన వారు ఒప్పుకుంటారా? తమ తరపున వారేమైనా వీరిని డిబేట్లకు పంపుతున్నారా? అలాంటి దాఖలాలు మచ్చుకు కానరావు. ఇదంతా చూస్తుంటే.. వీరి మాటలు నమ్మి మోసపోయే వారిదగ్గర దండుకొంటూ తమ పబ్బం గడుపుకునేవారిగానే అటువంటి **'డిబేట్లు కాని డిబేట్లు'** జరిపేవారిని పరిగణించాలి. అటువంటివారు తమ ఆధిక్యతలు కనబర్చుకునేందుకు పడే తాపత్రయం అంతింత కాదన్నది సుళువుగానే తెలుస్తుందెవరికైనా.

ప్రస్తుత దినాల్లో ఇటు క్రైస్తవుల్లో, అటు క్రైస్తవేతరుల్లో పెద్దలనుంచి యువత వరకు అందరూ బహు జాగ్రత్త కలిగుండాలి. లేకుంటే ఎందుకూ పనికిరాని, ఏమీ సాధించని **'డిబేట్లు కాని డిబేట్లు'** జరుపుతామంటూ బయల్దేరే వారు మరెక్కువ కాగలరు. సేవకు ఉపయోగపడాల్సిన విశ్వాసుల సొమ్ముతోబాటు యవ్వనస్తుల శక్తి యుక్తులు కూడా అటువంటి వారికి ఆస్తులు పోగేసుకొనేందుకు, విలాసాలు జరుపుకునేందుకు దోహదపడగలవు. తస్మాత్ జాగ్రత్తంటూ బిషప్ డా.కోట ధనరాజు గారు హెచ్చరికాపూర్వకంగా తెలిపారు.

**పాఠకులైన మీరు ఈ విషయాలను చర్చించి.. ఇందున్న సంగతులు మరింత మందికి చేరవేయాలని కోరుతున్నారు ఈ విషయాలను విన్నవారు. దీనిపై మీ అభిప్రాయాలను తెలపాలని కోరుతున్నాం**

– బ్రదర్ వైకెయార్.

# తలుపులు మూసేస్తే గోడలు పడగొట్టిన దేవుడు



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

ఎన్నో వందల సంవత్సరాలుగా అనేక తరాలుగా ఎదురుచూసిన వాగ్దాన దేశంలో కాలుపెట్టిన దేవుని ప్రజల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. అయితే ఎదురుగా ఉన్న యెరికో పట్టణద్వారం, లోపలి నుండి 'గట్టిగా మూయబడి ఉండటం' వారి ఆనందాన్ని అంతలోనే ఆవిరి చేసింది. మీరు కాలుమోపిన ప్రతి స్థలం మీరే అవుతుందన్న దేవుని వాగ్దానాన్ని నమ్మి (యెహోషువ 1:3) అంత దూరం వస్తే, కాలు మోపడానికి వీలు లేకుండా ఎదురుగా మూయబడిన ద్వారం దేవుని ప్రజల్ని వెక్కిరిస్తూ కనిపించింది (యెహోషువ 6:1) పైగా ఎక్కడానికి వీలు లేకుండా పర్వతాలంత ఎత్తైన ప్రాకారాలు ఆ పట్టణం చుట్టూ ఉన్నాయి. మరి ఈ పరిస్థితుల్లో విశ్వాసుల జైత్రయాత్ర ముందుకు సాగేదెలా? దేవుని వాగ్దానాలకు పూర్తిగా భిన్నమైన వాస్తవ పరిస్థితులు జీవితంలో ఎదురైతే ఏం చేయాలి? ఆనాడూ ఈనాడూ దేవుని పిల్లల సందిగ్ధం ఇది.

విశ్వాసయాత్రలో అడుగడుగునా అడ్డుపడడం, మనలను దేవునికి దూరంగా తరిమి కొట్టడం మన శత్రువైన సాతానుకు ఎంతో ఇష్టమైన కార్యం. అతని ఎదుర్కొంటూ మన విశ్వాస యాత్రను కొనసాగించాల్సి ఉంటుంది. ప్రతి అడుగులోనూ ప్రభువు నమ్మకత్వాన్ని అనుభవిస్తూ, ప్రతి అవరోధాన్ని ఆయన కృపాసాయంతో అవలీలగా అధిగమిస్తూ సాగేదే నిజమైన విశ్వాసయాత్ర. మూయబడిన యెరికో ద్వారాల్లాంటి ప్రతికూల పరిస్థితుల్లోనే మన విశ్వాసపు నాణ్యత నిగ్గుతేల్చబడుతుంది. యాత్ర ముందుకు సాగలేని పరిస్థితుల్లో దేవుని ప్రజల నాయకుడు యెహోషువ దేవుని మాటలు ఆలకించాడు. మీరేమీ హైరానా పడనవసరం లేదు, ఆ ప్రాకారాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కేకలు వేయండి. అవన్నీ కూలిపోతాయని ప్రభువు చెప్పగా, దేవుని ప్రజలు సరిగ్గా అదే చేసారు. అంతా చూస్తూండగా పర్వతాలంత ఎత్తైన, బలమైన ప్రాకారాలు పేకమేడల్లా కుప్పకూలిపోయాయి. తరువాత దేవుని ప్రజలు అవలీలగా యెరికోలోనికి ఎక్కి వెళ్ళి దాన్నంతటినీ స్వాధీనం చేసుకున్నారు.

సాతాను చేయగలిగిందల్లా ఇష్టలేని వాళ్లను బయటికి తరమడం, వారిని లోనికి రానీయకుండా తలుపులేయడమే, కానీ సాతాను తలుపులు మూసేస్తే, చుట్టూ ఉన్న గోడల్ని పడగొట్టే బలవంతుడు మన దేవుడు. చుట్టూ ఉన్న గోడలు పడిపోయాక ఎంత గట్టిదైనా, మూసివేసినా, ద్వారానికి విలువేముంది? దేవుడిచ్చే పరిష్కారాలు అనూహ్యమైనవి, అద్భుతమైనవి. మూయబడిన తలుపులు ఎదురైతే గోడలు పడగొట్టమని ప్రార్థన చేద్దాం. తలుపులు వేసేశానంటూ విర్రవీగే సాతానుకు గోడలు పడగొట్టి బుద్ధి చెప్పే దేవుని శక్తిని మనం ఆశ్రయిద్దాం. వాగ్దాన దేశమంతా తప్పకుండా దేవుని ప్రజలమైన మనవశమే అవుతుంది. తలుపు గట్టిగా వేసి సాతాను ఎంతగా ప్రతిఘటించినా చివరికి గోడలు కూలడం ఖాయం. ఆ పట్టణమే కాదు, సంఘమంతా, దేవుని పరిచర్య దాని భారమంతా చివరికి దేవుని ప్రజలదే. ఆ సువర్ణ క్షణాల కోసం ప్రార్థించి ఎదురుచూద్దాం.

Raj 'n' Raj's Charitable Trust
Regd. No. : 297/2016

## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016



మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ,
తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com
Email : rajnrajscharitabletrust@gmail.com

## 'శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్' వ్యవస్థాపకులు

# ఎం.కుమార్ బాటు మనుమడు మనుమరాల పుట్టినరోజు వేడుకలు

**విశాఖపట్నం**

స్థానిక ట్రినిటీ లూథరన్ చర్చిలో 'శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ చారిటబుట్ ట్రస్ట్' వ్యవస్థాపకులు ఎం.కుమార్‌బాబు తమ మనుమడు మనుమరాలు, తమ్ముడి కుమార్తె పుట్టినరోజులను వారం రోజుల వ్యవధిలో ఆ యా తేదీలనుబట్టి జరిపారు. రెండు కార్యక్రమాలకూ సంఘ ప్రధాన కాపరి రెవ.దొరైరాజు అధ్యక్షత వహించుటయేగాక వాక్యమందించి బిడ్డలకోసం ప్రార్థించి వారిని దీవించారు. కుమార్‌బాబు ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలనుబట్టి పాల్గొన్నవారు వారిని అభినందించారు. రాబోవురోజుల్లో ట్రస్ట్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేయాలని కోరుకున్నారు. పుట్టినరోజులు జరుపుకున్న ఈ సందర్భంలోనూ తమ ట్రస్ట్ ద్వారా అవసరార్థులకు సహకరించి తమ వితరణను చాటుకున్నారు కుమార్‌బాబు మరియు కుటుంబీకులు.








'శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ చారిటబుట్ ట్రస్ట్'కు సంబంధించిన పూర్తి విషయాలు రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో ఎం.కుమార్‌బాబు మాటల్లోనే పాఠకులు చదువగలరు - ఎడిటర్.

# ప్రకటన గ్రంథము 25

**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

8:23 నందు ఈ గ్రీకు ప్రభుత్వము అంతములో కూడ ఉండును అని చదువుచున్నాము అనగా 7 సంవత్సరముల కాలములలోని చివరి 3 1/2 సంవత్సరములలో గ్రీకు సామ్రాజ్యమును ప్రేరేపించిన సాతాను దూత అగాధము నుండి వచ్చును (ప్రకటన 17:8). దానియేలు 8:23–26 వచనములలో ఇతడు క్రూరమైన కార్యములు చేయుట చదువగలము. అనగా 7 సంవత్సరములలోని చివరి 3 1/2 సంవత్సరములు గ్రీకు రాజ్యమును ప్రేరేపించిన సాతాను దూత పరిపాలన అయియుండును.

2. ఈ క్రూరమృగము అగాధము నుండి వచ్చుచున్నట్లు మనము గమనించుచున్నాము (11:7) అనగా అగాధము నుండి వచ్చుచున్న సాతాను దూత మరియు ఇదే క్రూర మృగము 13:1 లో సముద్రములో నుండి వచ్చుట గమనించగలము. సముద్రము విస్తారమైన ప్రజలను సూచించుచున్నది (13:1, 17:1, 17:15, 7:2–3, 7:17). అనగా ఆదినములలో అగాధము నుండి వచ్చు సాతాను దూత ఆత్మ విస్తారమైన ప్రజలలో నున్న ఒక వ్యక్తిలో ప్రవేశించును కనుక ఈ 1.సాతాను దూత ఆత్మ మరియు 2. ఈ మానవుడు మరియు 3. తాను పరిపాలించు రాజ్యము ఈ క్రూరమృగము సూచించుచున్నది. చివరి 3 1/2 సంవత్సరములో విజృంభించు క్రూరమృగము మొత్తముగా చూచునపుడు చిరుతపులి పోలియున్నది (ప్రకటన 13:2, దానియేలు 7:4 నందున్న సింహము బబులోను రాజ్యమును దానియేలు 7:5 నందున్న ఎలుగుబంటి మాదీయుల యొక్కయు పారసీకుల రాజ్యమును దానియేలు 7:6 నందున్న చిరుతపులి గ్రీకు రాజ్యమును సూచించుచున్నదని మనకు తెలియును. అనగా బబులోను రాజ్యము తరువాత మాదీయుల యొక్కయు పారసీకుల యొక్క రాజ్యము వచ్చినది. ఆ తరువాత గ్రీకు సామ్రాజ్యము వచ్చినది గనుక చిరుతపులి గ్రీకు సామ్రాజ్యమును సూచించుచున్నది. కనుక చివరి 3 1/2 సంవత్సరములో వచ్చు క్రూరమృగము చిరుతపులిని పోలియున్నట్లు చదువుచున్నాము. (ప్రకటన 13:2) మరియు చిరుతపులి గ్రీకు రాజ్యమును సూచించుచుండుట వలన చివరి దినములలో గ్రీకు రాజ్యమును ప్రేరేపించిన సాతాను దూత క్రూరమైన కార్యములు చేయుటకు విరోధిని ప్రేరేపించును అని గ్రహించగలము కనుక ఈ క్రూరమృగము గ్రీకు రాజ్యము పక్షమున ఉన్న సాతాను దూత అయియున్నాడు.

ప్ర. యోవేలు 3:6 నందు గ్రీకు ప్రజల గురించి వ్రాయబడియున్నది వివరించుము ?

జ: యోవేలు 3వ అధ్యాయము హార్మెగిద్దోను యుద్ధము గురించి వివరించుచున్నది. యోవేలు 3:6 ప్రకారము ఆ దినములలో యూదా ప్రజలు గ్రీకు ప్రజలకు దాసులుగా ఉంటారు. కనుక యేసుక్రీస్తు రెండవ రాకడకు ముందు నవీన గ్రీకు రాజ్యపాలన ఉండును.

ప్ర: జెకర్యా 9:14 నందు "గ్రేకీయులారా సీయోను కుమారులను మీమీదికి రేపుచున్నాను" ఆ మాటల అర్థము ఏమి ?

జ: జెకర్యా 9:10–17 వచనములు యేసుక్రీస్తు రెండవ రాకడ గురించియు మరియు హార్మెగిద్దోను యుద్ధము గురించి వ్రాయబడినది. ఆ యుద్ధములో సీయోను కుమారులు అనగా ఇశ్రాయేలీయులు గ్రీకు ప్రజలతో యుద్ధము చేయుదురు. కనుక యేసుక్రీస్తు రెండవ రాకడకు ముందు నవీన గ్రీకు సామ్రాజ్య పరిపాలన ఉండును.

ప్ర: యెషయా 14:25 నందు నేను అషూరును సంహరించెదను అని వ్రాయబడినది. ఈ మాటల అర్థము ఏమిటి ?

జ: అషూరు అను సిరియా దేశము అలెగ్జాండరు తరువాత గ్రీకు సామ్రాజ్యము యొక్క సైన్యాధిపతులు ఆ సామ్రాజ్యమును నాలుగు రాజ్యములుగా ఎంచుకున్నారు. 1. ఐగుప్తు 2.టర్కీ 3.సిరియా 4.గ్రీసు

ఈ నలుగురు సైన్యాధిపతుల కాలములో కూడ గ్రీకు సామ్రాజ్యము కొనసాగెను కనుక సిరియా గ్రీకు సామ్రాజ్యములో ఒక భాగము అయియున్నది. "నేను అషూరును సంహరించెదను" అనగా గ్రీకు సామ్రాజ్యమునకు చెందిన సిరియా రాజ్యము నుండి వచ్చు క్రీస్తు విరోధని దేవుడు సంహరించును అని అర్థము. అనగా క్రీస్తు విరోధి సిరియా రాజ్యము నుండి వస్తాడు. ఇదే విధముగా యెహోవా అషూరును కొట్టును అని యెషయా 30:31లో చదువుచున్నాము. మరియు అషూరు కాడి కొట్టివేయబడును అని యెషయా 10:24–27 వచనములలో చదువగలము. కనుక క్రీస్తు విరోధి సిరియా దేశము నుండి వస్తాడు (దానియేలు 7:23–24, 8:9, 8:20–25, 11:36–45).

ప్ర: క్రీస్తు విరోధి ఎన్ని పేర్లతో పిలువబడుచున్నాడు ?

జ: క్రీస్తు విరోధి ఈ క్రింది పేర్లతో పిలువబడుట బైబిలునందు చదువగలము.

1. క్రీస్తు విరోధి (1యోహాను 2:18)
2. అషూరు (యెషయా 10:20–27, 30:18–33, 31:4 నుండి 32:2, మీకా 5:3–15)
3. బబులోను రాజు (యెషయా 14:4)
4. దోచుకొనువాడు (యెషయా 16:4)
5. బలత్కారము చేయువాడు (యెషయా 16:4)
6. రోషునకును, మెషెకునకును, తుబాలునకును అధిపతియైన గోగు (యెహెజ్కెలు 38:2–3)
7. చిన్న కొమ్ము (దానియేలు 7:8, 7:24, 8:9, 8:23)
8. క్రూరముఖము గలవాడు (దానియేలు 8:23)
9. వచ్చునట్టి రాజు (దానియేలు 9:26–27)
10. ఉత్తర దేశపు రాజు (దానియేలు 11:5–45)
11. పాప పురుషుడు (2థెస్స 2:1–12)
12. నాశన పుత్రుడు (2థెస్స 2:1–12)
13. దుష్టుడు యెషయా 11:4
14. జంతువు లేక క్రూరమృగము (దానియేలు 7:11 ప్రకటన 13)

ప్ర: క్రీస్తు విరోధి ఎంత కాలము ఉంటాడు ?

జ: మొదటి 3 1/2 సంవత్సరము నవీన రోమా సామ్రాజ్యము యొక్క 10 రాజ్యముల పరిపాలన ఉండును. క్రీస్తు విరోధి ఈ మొదటి 3 1/2 సంవత్సరముల చివరి కల్ల 10 రాజ్యములపై అధికారము పొందుకుంటారు (దానియేలు 7:23–24, 11:36–45) తరువాత 3 1/2 సంవత్సరములు తాను లోపరుచుకొనిన 10 రాజ్యములపై తన ప్రభుత్వము జరిగిస్తాడు (ప్రకటన 13:5)

ప్ర: క్రీస్తు విరోధి తన పరిపాలన ఎచ్చట ఉండి కొనసాగించును ?

జ: మొదటి 3 1/2 సంవత్సరములు తాను బబులోను లోనులో నివసించి పరిపాలిస్తాడు (యెషయా 14:4–17 చివరి 3 1/2 సంవత్సరములు తాను యెరుషలేములో నివసించి పరిపాలిస్తాడు (దానియేలు 9:27, 11:45, మత్తయి 24:15, 2థెస్స 2:3–4, ప్రకటన 11:1–2)

ప్ర: క్రీస్తు విరోధి ఎట్టి అధికారము కలిగి యుంటాడు ?

జ: సాతానుడు అధికారము క్రీస్తు విరోధికి ఇచ్చును (దానియేలు 8:24, 11:38–39, 2థెస్స 2:8–12, ప్రకటన 13:1, 4, 17:12–17). అగాధమునుండి వచ్చు దురాత్మ క్రీస్తు విరోధి యందుండి తన కార్యము జరిగించును (ప్రకటన 11:7, 17:8)

ప్ర: క్రీస్తు విరోధి చేయు పనులు మరియు అతనికి కలిగిన అధికారమును వివరించుము ?

జ: 1.అతడు దేవుని దూషిస్తాడు (13:5–6, దానియేలు 7:8, 7:20, 7:25, 11:36)

2. అతని ద్వారా పరిశుద్ధులు హతసాక్షులుగా చంపబడుతారు (15:24,20:4–6)
3. యూదులతో అతడు యుద్ధము చేసి గెలుచును (13:7, దానియేలు 7:21, 12:7)
4. అతడు రాజ్యములను జయించును (13:7, దానియేలు 7:7–8, 7:19–24, 11:40–45)
5. మర్మము అయియున్న మహబబులోను అతడు నాశనము చేయును (17:12–17)
6. అతడు దేవుని ఇద్దరు సాక్షులను చంపును (11:7)
7. అతడు కాలములను మరియు న్యాయపద్ధతులను మార్చివేయును (దానియేలు 7:25)
8. ఉపాయములను (మర్మములను) తెలిసిన వాడైయుంటాడు (దానియేలు 8:23).
9. తన ఇష్టానుసారముగా కార్యములను జరిగించును (దానియేలు 11:36)
10. సూచకక్రియలను కనుపరుచును (13:13, 2థెస్స 2:9)
11. మోసము చేసి తనకు లాభము తెచ్చుకొనును (దానియేలు 8:25)
12. బంగారము, వెండి (అనగా ధనము) పైన అధికారము కలిగియుంటాడు (దానియేలు 11:38–43)
13. అనేకులను మోసగించును (13:1–8, 2థెస్స 2:10)
14. ఇశ్రాయేలీయులతో నిబంధన చేయును (దానియేలు 9:27)
15. ఆనాటి మతములన్నిటిపై అధికారము కలిగియుంటాడు (13:1–18, దానియేలు 11:36)
16. భూనివాసులపై అధికారము కలిగి యుంటాడు (13:12–18)
17. రాజులపై అధికారము కలిగియుంటాడు (17:12–17)
18. రాజ్యములు తనకు భయపడునట్లు చేయును (13:4)
19. క్రీస్తుతో యుద్ధము చేయును (19:19–21)
20. 42 నెలలు పరిపాలించు అధికారము కలిగియుండును (13:5) ఇది వరకు మనము 11వ అధ్యాయము వ్యాఖ్యానము పఠించుచు 7వ వచనము వరకు వచ్చాము. 11:7 నందు క్రూరమృగము అను మాట గమనించి ఈ క్రూరమృగము ఎవరో ఇది వరకు ధ్యానించుచు వచ్చాము. ఇక ముందుకు మన ధ్యానమును కొనసాగించుదాము. ఈ క్రూరమృగము ఇద్దరు సాక్షులను చంపిన తరువాత వారి శవములు మహా పట్టణపు సంత వీధిలో పడియుండును అని 11:8లో చదువుచున్నాము. ఆ మహ పట్టణమునకు ఉపమాన రూపకముగా సొదొమ అనియు ఐగుప్తు అనియు పేరు, అచ్చట వారి ప్రభువు కూడ సిలువ వేయబడెను అని కూడ చదువుచున్నాము. ఇచ్చట మహా పట్టణము అనగా అది యెరుషలేము పట్టణము అయియున్నది. ఈ పట్టణములో రానున్న చివరి 3 1/2 సంవత్సరములలో సొదొమలో ఉన్న పాపములు విస్తరించును అని అర్థము. అనగా యధార్థమైన భక్తి లేకుండ ఈ పట్టణము వ్యభిచార పాపముతో నిండుకొని యుండును. యెరుషలేమునకు ఇట్టి పేరు ఇది వరకు ఇవ్వబడుట బైబిలులో చదువగలము (యెషయా 1:9–10, యెహెజ్కెలు 16:46, 16:53, 23:3, 8, 19, 27) చివరి 31/2 సంవత్సరములలో ఇట్టి పాపములు విస్తరించి ఉండునని బైబిలు తెలియచేయుచున్నది (మత్తయి 24:37–39, లూకా 17:26–30)

1:10 నందు ఈ ఇద్దరు ప్రవక్తలు భూనివాసులకు భాధించిరి అని చదువుచున్నాము అనగా వీరు 3 1/2 సంవత్సరములు భూనివాసులను భాధించిరి (11:3)

11:11 లో మూడున్నర దినుల తరువాత దేవుని యొద్ద నుండి జీవాత్మ వచ్చి వారిలో ప్రవేశించెను గనుక పాదములు ఊని నిలిచిరి అని చదువుచున్నాము. యేసుక్రీస్తు మనకు మరణముపై జయము ఇస్తాడు (కొలస్సీ 2:14–17).

**(26వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)**

# 24.నేను నిన్ను ఏర్పరచుకొనియున్నాను

- హగ్గయి 2:23

సాధారణముగా విశ్వాసులు ఈ వాగ్దానము కేవలము భక్తులకే అని అనుకొంటారు. నిజమే. ఒక కార్యసాధనకొరకు దేవుడు తల్లి గర్భములో రూపింపబడకమునుపే తన భక్తులను ఏర్పరచుకొంటాడు. అలాగే విశ్వాసులైన వారినందరిని అంధకారమునుండి, చీకటినుండి ఆశ్చర్యకరమైన వెలుగులో నడవడానికి దేవుడు తల్లిగర్భములోనే ఏర్పరచుకున్నాడు. విగ్రహారాధన వదిలి సత్యదేవుని అనుసరించుటకు దేవుడు నిన్ను అన్యజనులలోనుండి ఏర్పరచుకొన్నాడు. ఇక్కడ తీవ్రతకలిగి దైవకార్యాలు చేయడానికి దేవుడు జెరుబ్బాబెలును ఏర్పరచుకొన్నాడు. దేవుని ప్రజలను సరిగ్గా నడిపించుటకు జెరుబ్బాబెలు అనేక ఆటంకములను ఎదుర్కొంటున్నాడు. అప్పుడు యెహోవా వాక్కు అతనికి ప్రత్యక్షమైంది.

'శక్తిచేతనైనను బలముచేతనైననుకాక నా ఆత్మచేతనే ఇది జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను. గొప్ప పర్వతమా, జెరుబ్బాబెలును అడ్డగించుటకు నీవు ఏమాత్రపుదానవు? నీవు చదునుభూమి వగుదువు.' – జెకర్యా 4:6-7

శక్తిచేతకాదు, బలముచేతకాదు, నా ఆత్మద్వారా ఈ కార్యాలు చేస్తావనే అభయవాక్కులు జెరుబ్బాబెలు వింటాడు. నీకు గొప్ప పర్వతములాంటి సమస్యలా? నిన్ను ఎదిరించుటకు అవి ఏపాటివి? తప్పక అవి సమతలభూమిగా మారిపోతాయి. ఎందుకంటే – నేను నిన్ను ఏర్పరచుకొనియున్నాను అని దేవుడు జెరుబ్బాబెలుతో అంటాడు. దేవునిచేత ఏర్పాటైన వ్యక్తులకు, అభిషిక్తులకు ఆయన రక్షణ దుర్గంగా ఉంటాడు. మానవులు వీరికి ఆటంకము కలుగజేసి ఓడిపోతుంటారు. వారు అభిషిక్తులు దేవునిచేత ఏర్పరచబడినవారని మరచిపోతారు. దేవుడు వారికిచ్చిన దర్శనమును తుది శ్వాసవరకు కొనసాగించగలరనే జ్ఞానం రిక్తమై వచ్చి వారికి అడ్డుపడుతుంటారు. అలా చేసి వారు పతనానికి, నాశనానికి, తీరని రోగాలకు గురియౌతారు. తరతరములకు శాపగ్రస్తులౌతారు.

విశ్వాసులందరు దేవునిచేత ఏర్పరచబడినవారే. కొన్ని కఠినమైన సమస్యలను సాధించడానికి దేవునివైపు ఆకర్షించడానికి తన సమయాల్లో (కాలాల్లో) ఒక్కొక్క వ్యక్తిని ఎన్నుకొని నిలబెడతాడు. వారు అభిషిక్తులు. దేవుడు అబ్రహామును ఎన్నుకొన్నాడు; లక్షలాది ఇశ్రాయేలు ప్రజలను నడిపించడానికి మోషేను ఎన్నుకొన్నాడు. మోషే తర్వాత ఆ పనికొరకు యెహోషువను ఎన్నుకొన్నాడు. ఫిలిష్తీయుల చేతిలోనుండి ఇశ్రాయేలీయులను విడిపించుటకు సమ్సోనును ఎన్నుకున్నాడు. ఇశ్రాయేలీయులకు రాజుగా దావీదును ఎన్నుకొన్నాడు. క్రొత్త నిబంధనలో అన్యజనులకు వెలుగుగా నియమించుటకు పౌలును ఎన్నుకున్నాడు. ఇలా అనేక మంది భక్తులను ఏర్పరచుకొని గొప్ప కార్యాలను జరిగించాడు. ఏర్పరచబడిన వ్యక్తులకు ఆయన తోడుగా ఉంటాడు.

'యెహోవా తన భక్తులను తనకు ఏర్పరచుకొనుచున్నాడని తెలిసికొనుడి.' – కీర్తన 4:3

నీవు అమాయకంగా ఉండి అభిషిక్తుల మీదికి రాకూడదు; వారికి వ్యతిరేకంగా మాట్లాడకూడదు. అది నీకు కీడు అని నీవు గ్రహించాలి. దేవుడు చీకటినుండి ఆశ్చర్యకరమైన వెలుగులో నడుచుటకు నిన్ను ఏర్పరచుకున్నాడు. నిన్ను నడిపించడానికి; అనేకుల రక్షణార్థము అభిషిక్తులను ఏర్పరచుకున్నాడు. ఇవన్ని దేవుని ఏర్పాటులు. దేవుడు ఏర్పరచుకున్న వ్యక్తులు దేవునికి ప్రజలకు మధ్యగా యాజకత్వము చేస్తారు. దేవునియొద్ద ప్రజలకొరకు విజ్ఞాపన చేస్తారు. వారు ప్రార్థిస్తే రోగులు బాగౌతారు; కుటుంబాలు కట్టబడతాయి; చీకటి తొలగిపోతుంది; నీకు ఆశీర్వాదాలు వస్తాయి. దేవుడు ఏర్పరచుకొన్న వారిమీద నింద మోపగలవారు ఎవరు? అని వాక్యములో ఉంది. కావున నీవు అభిషిక్తులకు వ్యతిరేకంగా మాట్లాడకూడదు.

'అప్పుడు ఆయన – నేను వారిని నశింపజేసెదననెను. అయితే ఆయన వారిని నశింపజేయకుండునట్లు ఆయన కోపము చల్లార్చుటకై ఆయన ఏర్పరచుకొనిన మోషే ఆయన సన్నిధిని నిలిచి అడ్డుపడెను.' – కీర్తన 106:23

దేవుడు ఇశ్రాయేలు ప్రజలను వారి తిరుగుబాటు నిమిత్తము నాశనము చేస్తానని అన్నప్పుడు దేవునిచేత ఏర్పాటైన మోషే ఆయన సన్నిధిలో నిలిచి అడ్డుపడతాడు. దేవుడు ఆ మొఱ్ఱ విన్నాడని వాక్యంలో చూస్తాము. కొందరి కుటుంబాలను వారి అతిక్రమం నిమిత్తము నాశనము చేస్తానని దేవుడు అంటే దేవుని సేవకులు అక్కడ నిలిచి ప్రార్థిస్తే వెంటనే ఆ కీడు తొలగిపోతుంది.

'ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.' – ఎఫెసీ 1:4-6

దేవుడు నిన్ను ఏర్పరచుకొనిన సంగతి నీవు ఎప్పుడైనా జ్ఞాపకము చేసికొంటావా? విశ్వాసులనందరిని దేవుడు ఏ విధంగా ఏర్పరచుకొన్నాడు. దేవుడు కొందరిని భయంకరమైన విగ్రహారాధననుండి విడిపించి తన ప్రజగా చేసికొన్నాడు. కొందరు మేము ఎంతో ధన వ్యయము చేసి ఆలయాలచుట్టూ తిరిగేవారిమి, మంత్ర తంత్రాలకొరకు ఎంతో డబ్బు ఖర్చుచేశాము అయినా మాకు నెమ్మది కలుగలేదు. పైగా మాలో భయము నిండి ఉండేది ఎంతో ఆందోళన చెందేవారిమి అని చెబుతారు. ఇప్పుడు ఇంత అద్భుతమైన వెలుగులో నడవడానికి నీవు నన్ను జగత్తు పునాది వేయబడకమునుపే ఏర్పరచుకున్నావు అని ఎప్పుడైనా నీవు దేవుని స్తుతిస్తున్నావా? తల్లి గర్భములోనే నిన్ను చూచుకొన్న దేవుని, శాశ్వత ప్రేమతో నిన్ను ప్రేమించిన దేవుని నీవు సదా స్తుతించబద్ధుడవై యున్నావు.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

# 25.నూతన హృదయము మీకిచ్చెదను

- యెహెజ్కేలు 36:26

'నూతన హృదయము మీకిచ్చెదను. నూతన స్వభావము మీకు కలుగజేసెదను. రాతి గుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను.' – యెహెజ్కేలు 36:26

కొందరు పాతబట్టలకు కొత్తసామాన్లు పాత సరుకుకు క్రొత్త వస్తువులు ఇస్తామని వీధుల్లో తిరుగుతుంటారు. మీరు వారికి పాత బట్టలు ఇచ్చి క్రొత్త వస్తువులు తీసుకుంటారు గదా! అలాగే నీవు నీ పాత గుండెను దేవుని చేతిలో పెడితే దేవుడు నీకు నూతన హృదయము ఇస్తాడు. దేవా! నా హృదయము నాకు సహకరించడము లేదు దురాశలకు ఈడుస్తుంది పాపానికి బానిసైపోయింది అసలు దేవుని ఆజ్ఞలు అనుసరించుట లేదు. కనుక నా పాత గుండెతీసేసి నీ ఆజ్ఞలను అనుసరిస్తూ, నీ ప్రేమను గుర్తించి, నీ కార్యాలను వివరిస్తూ వాటియందు ఆనందించే నూతన హృదయము నాకు దయచేయుమని ప్రార్థించాలి. తరచుగా ఆడవాళ్ళు ఇంట్లో పాత, పనికిరాని వస్తువులన్నీ తీసివేసి ఇంటిని క్రొత్తవాటితో అలంకరించుకుంటారు. అలా నీవు నూతన హృదయం కొరకు, మార్పిడి కొరకు ఆశించాలి.

'కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను.' – 2 కొరింథీ 5:17

ఈ మధ్య ఎక్కువగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరుగుతూ ఉంది. పనిచేయని కిడ్నీలను తీసివేసి క్రొత్త కిడ్నీలను అమర్చుతున్నారు. హర్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కూడా జరుగుతుంది గాని అలా చేయించుకున్న వ్యక్తి చాలా కాలము బ్రతికారని మనకేమి వినబడదు. ఆ గుండె అమర్చడంలో ఏదో తప్పదము జరుగుతుంది. అందువల్ల ఆ వ్యక్తి ఎక్కువ కాలం బతకకుండా చనిపోతున్నాడు. కాని దేవుడు ఇచ్చే నూతన హృదయము ఎంతో అద్భుతమైనది. దేవుడు క్రొత్త కళ్ళు, చేతులు ఇస్తానని గాక క్రొత్త గుండె ఇస్తానని ఎందుకు అంటున్నాడు? అంటే 'హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు?' – యిర్మీయా 17:9. నీవు నీ హృదయంలో పాపమును కప్పుకొని పైకి భక్తి నటించవచ్చు దుర్మార్గంగా ప్రవర్తించవచ్చు. కాని నీ హృదయం బాగుంటే నీ హృదయంలో దేవుని వాక్యము భద్రపరచుకొంటే అది నీ సర్వశరీరానికి ఆరోగ్యాన్నిస్తుంది.

'నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము.' – సామెత 4:23

కొందరు మారుమనస్సు పొందామని అంటారు. కాని వారు పాపములోనే ఉంటారు. 'కుక్క తన వాంతికి తిరిగినట్టును, కడుగబడిన పంది బురదలో దొర్లుటకు మళ్లినట్టును అను నిజమైన సామెత చొప్పున వీరికి సంభవించెను.' – 2పేతురు 2:22 అలా కాకుండునట్లు నీవు ప్రార్థన చేసి నూతన హృదయాన్ని పొందాలి. ఆ నూతన హృదయంతో ఎల్లప్పుడు మేలైన పనులే చేయాలి. 'కాబట్టి మేలైనది చేయనెరిగియు అలాగు చేయనివానికి పాపము కలుగును.' – యాకోబు 4:17. నీకు పాపమేదో, పవిత్రత ఏదో తెలుసు. అయినా నీవు పాపమే చేస్తున్నావంటే నీ హృదయము రోతగా ఉందని అర్థము. నా హృదయములో పాపమును లక్ష్యము చేసినయెడల దేవుడు నా మనవి వినడు అని భక్తుడు అంటున్నాడు. కావున నూతన హృదయము కొరకు దేవుని అడగాలి. కొందరి భర్తలు చాలా కఠినంగా ఉంటారు. వారి ప్రవర్తన వలన స్త్రీలు దేవా! నా భర్త నీ మార్గాలను తిరస్కరిస్తున్నాడు మంత్రతంత్రాల తట్టు తిరుగుతున్నాడు. పిల్లలకు దుర్బోధలు చేస్తున్నాడు. ఆయనకు నూతన హృదయము దయచేయుము అని ప్రార్థించాలి. మరికొందరు 'నా భార్య చెప్పినట్లు వినడం లేదు మందిరమునకు రావడం లేదు భక్తిగా నటిస్తుంది గాని దేవుని శక్తిని త్యజిస్తుంది' అంటుంటారు. వారు నా భార్యకు నూతన హృదయము దయచేయుమని ప్రార్థించాలి. కొందరు తల్లిదండ్రులు వారి పిల్లలు మోసగాండ్రుగా తయారవుతున్నారు; భ్రష్టులైపోతున్నారు. మేము భయభ్రాంతికి లోనౌతున్నామని అంటారు. వారు 'మా పిల్లలకు నూతన హృదయము దయచేయుమని ప్రార్థించాలి. అప్పుడు మీ హృదయాలు తేలికైపోతాయి. మీ హృదయాలు వింతగా మారిపోతాయి.


నీ హృదయము దేవునికి కాకుండా ఇతరులకెవరికిచ్చినా అది పాడైపోతుంది. దేవుని చేతిలో పెడితేనే నీ గుండె మరి ఎవరికిచ్చినా ఇక దాని సంగతి అంతే. పాడై, నాశనమైపోతుంది. నా కాలేజీ రోజుల్లో ప్రేమలేఖల్ని అటూ ఇటూ మార్చుకునేవారు. యౌవనప్రాయము గనుక ఒకరినుండి ఒకరు ఆ ప్రేమలేఖల్ని అందుకునేవారు. అప్పుడు నేను నా స్నేహితురాలి ఒక ప్రేమలేఖ చూశాను. ఆ లేఖమీద ఒక గుండెకాయ, ఆ గుండెకాయలోపలికి ఒక బాణం దూసికొనిపోయిన చిత్రము ఉంది. ఇదంతా ఎందుకొచ్చిన గొడవ. నీ గుండె దేవుని చేతిలో పెడితే ఏ బాణము నీకు తగులదు. కావున నీవు నీ హృదయాన్ని దేవుని చేతిలో పెట్టాలి. అప్పుడు నీవు ఎంతో సురక్షితముగా ఉంటావు. దేవుడు నీకు నూతన హృదయమునిస్తాడు.

**శ్రీమతి డా.జాయ్ చెరియన్ గారు హైద్రాబాద్ కేంద్రంగా చేస్తున్న సేవ అనేకులకు ఆదరణకరంగా, ప్రోత్సాహకరంగా సాగుతోందనుట నిర్వివాదం. సేవకులను, విశ్వాసులను వారు తమ ప్రార్థనాసహకారాలతో బలపరుస్తూనే ఉంటారు. తెలుగు రాష్ట్రాల్లో అనేకచోట్ల సభల్లోనూ వాక్యమందిస్తుంటారు. వారి తండ్రిగారు నూరేండ్ల క్రిందట ప్రారంభించిన సేవ నేటికీ కొనసాగుటకు ముఖ్య కారణం రెవ.డా.జాయ్ చెరియన్ గారేనన్న సాక్ష్యం పొందారు. 'క్రైస్తవనాడు' కొరకు వారు చేస్తున్న ప్రార్థనాసహకారాలను బట్టి ఈ సందర్భానా మరోసారి వారికి మా కృతజ్ఞతలు తెలుపుతున్నాం - 'క్రైస్తవనాడు' కుటుంబీకులు, తెలుగు రాష్ట్రాలు.**





D.No. 29-19-64, Srihasa Building 5th Floor, Dornakal Road,
Suryaraopet, Vijayawada - 520 002

లోకోక్తి : ➤ బహిరంగంగా కనబడే మురికి గుంటలకన్నా మనసులో మాలిన్యంకల వ్యక్తులే జాతికి ఎక్కువ ప్రమాదం. - సర్వేపల్లి రాధాకృష్ణ




**ఇద్దరు లేక ముగ్గురు!**

నా చిన్నప్పుడు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలన్నది ఎక్కువగా వినేవారం, సినిమాల్లోనూ, వీధుల్లోనూ దాని తాలూక ప్రకటనలు చూసేవారం. ఇప్పుడేమో సేవకులకు ఇద్దరు లేక ముగ్గురు పెళ్లాలని వింటున్నాం. ఇది కడు ధౌర్భాగ్యమంటున్నారు దేవుని వాక్యాన్ని తమ జీవనంలో చూపేవారు - బ్రదర్ వై.కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.



విశాఖపట్నం గాజువాకలో బిషప్ ఎం.మోహనరావు ఆధ్వర్యంలో ఈనెల 12నుంచి 15వ, తేదీ వరకు జరిగిన ప్రభురాకడ సభలకు సంబంధించిన చిత్రమాలికలివి ఈ సభల్లో పాల్గొన్న పాల్గొన్నవారిలో బిషప్ ఎంఎ పాల్, జాన్‌వెస్లీ, రెవ.పి.యేసుపాదం, బిషప్ పి.పీటర్ (మన్నాచర్చ్), రెవ.ఎం.ఆర్.మోహనరావు, రెవ.ఎం.ఆర్.జేమ్స్, రెవ.జాన్ సుధాకర్ దంపతులు మరియు రెవ.విల్సన్‌బాబు తదితరులున్నారు.






సంతోషహృదయునికి నిత్యము విందు కలుగును (సామెతలు 15:15)

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.